విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 24, మార్చి 2023

8,691 హెక్టార్లలో పంట నష్టం

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ : జిల్లాలో కురిసిన అకాల వర్షాలకు రైతులు సాగుచేసిన వివిధ రకాల పంటలకు సంబంధించి 8,691 హెక్టార్లలో పంట నష్టం వాటిలినట్లు ప్రాథమిక అంచనా నివేదిక వెళ్లడైందని జిల్లా వ్యవసాయ అధికారి జయదేవ్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి నాగరాజులు తెలిపారు. గురువారం మండలంలోని ఇంజేడు, కొండ పల్లే, మాయలూరు, రూపనగుడి, తదితర గ్రామాలలో పంట నష్టంపై రైతులతో ఆరా తీశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మొక్కజొన్న, వరి, కుసుమ, మినుము, కొర్ర తదితర పంటలు 7,643 హెక్టార్లు కాగా, ఉద్యానవన పంటలు మిరప, అరటి, మామిడి, కూర గాయల పంటలు 1048 హెక్టాలలో దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. గ్రామాల్లో క్షేత్రస్థాయిలో వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు బృందాలుగా ఏర్పడి రైతులతో కలిసి దెబ్బతిన్న పంటలను పూర్తిస్థాయిలో ఈనెల 30వ తేదీ వరకు పరిశీలించి నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 1,2,3 తేదీల్లో రైతుల పంటలు వివరాల జాబితాను రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాల యాల్లో అతికించడం జరుగుతుందన్నారు జాబితాలో ఏదైనా తేడాలు అభ్యంతరాలు ఉంటే రైతులు ఫిర్యాదు చేస్తే పరిశీలించి తది జాబితాను ఏప్రిల్ 4వ తేదీన ప్రకటించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వానికి నివేదికలు చేరవేయడం జరుగుతుందని, నష్టపోయిన రైతుల పరిహారం వారి వ్యక్తిగత ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. మండల వ్యవసాయ అధికారి రాజేంద్రకుమార, ఉద్యానవన శాఖ అధికారిని ధరణి, ఏఈవోలు, వీఏఏలు పాల్గొన్నారు.

లక్ష్మాపురంలో బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర - పగిడ్యాల : ఉగాది పండుగ సందర్భంగా మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో అఖిల భారత నాలుగు పళ్ళ స్థాయి ఎద్దుల బండలాగు పోటీలు హట్టహాసంగా బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను నందికొట్కూరు మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బానీ, కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్ ప్రారంభించారు. ఈ పోటీలలో వివిధ ప్రాంతాల నుంచి 15 జతల వృషభలు పోటీల్లో పాల్గొన్నాయి. హెరాహెరీగా సాగిన బండలాగుడు పోటీల్లో మొదటి బహుమతి 30,000 పంచలింగాలకు చెందిన బైర పోగు బుల్స్, ద్వితీయ బహుమతి 20,000 ఎల్లా గౌడ్, తృతీయ బహుమతి 15,000 ప్రకాశం జిల్లా నాగులప్పలపాడు గ్రామానికి చెందిన వుచ్చుకాయల శేషాద్రి చౌదరి, నాలుగో బహుమతి 10,000 అంతపురం జిల్లా వీరన్న పల్లి గ్రామానికి చెందిన ఇ టికెనాలు, ఐదవ స్థానంలో 8,000 ఏ కోడూరు కు చెందిన చాగంటి నాగేశ్వర్ రెడ్డి వృషభాలు గెలుపొందినట్లు నిర్వాహకులు తెలిపారు. వృషభ రాజుల ఎద్దుల యజమానులకు బహుమతులు ప్రధానం చేశారు. వైకాపా నాయకుడు భూసి గౌడ్, జయ రాఘవ నాయుడు, షమీన్, సగినేలరమణ,వెంకటరెడ్డి పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులతో తహసిల్దార్ ధోని ఆల్ఫ్రెడ్, ఎంపీడీవో సుబ్బరాజులు గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాలలో త్రాగునీటి సమస్య లేకుండా తగు చర్యలు తీసుకొనుట, మిషన్ అంత్యోదయ ఆన్లైన్, బయోమెట్రిక్ అటెండెన్స్,ఎస్‌డిజి లక్ష్యాలు, ఈనెల 27న పాణ్యం లో జరిగే ఒక్కరోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం కు హాజరగుట తదితర అంశాలపై మండల అధికారులు సమీక్షించారు. సమావేశంలో విస్తరణ అధికారి తాహెర్ హుస్సేన్ పంచాయతీ కార్యదర్శులు రాఘవరెడ్డి,వెంకటసుబ్బయ్య, భార్గవి లత, రాజశేఖర్ రెడ్డి,భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు సుబ్బరాయునికి ఘనంగా గ్రామోత్సవం

విశాలాంధ్ర-పాణ్యం : మండల పరిధిలోని ఎస్ కొత్తూరు గ్రామంలో వెలిసిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు ఉగాది పండుగ బ్రహ్మోత్సవంలో భాగంగా గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. దేవస్థానంలో ఈవో రామకృష్ణ ఉత్సవ కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి అభిషేకములు అర్చనలు పలు విశేష పూజలను అర్చకులు నారాయణస్వామి, సురేష్ స్వామి, కిట్టయ్య స్వామి భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. సాయంత్రం వల్లి దేవ సేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను గ్రామ పురవీధుల గుండా బాజా భజంత్రీలు,బాణా సంచారము,డప్పు వాయిద్యములు, చెక్కభజనలతో గొప్ప ఊరేగింపు నిర్వహించారు. రాత్రి చెక్కభజన సంస్కృతి కార్యక్రమాలు చూపరులను అలరించాయి.

పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన

విశాలాంధ్ర - పగిడ్యాల : మండల పరిధిలోని లక్ష్మాపురం ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలను ప్రిన్సిపల్ వెంకటరమణమ్మ, వైస్ ప్రిన్సిపల్ వరప్రసాద్, ఎంఈఓ సుభాన్ భాష గురువారం పరిశీలించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఏప్రిల్ మూడవ తేదీ నుండి జరగబోయే 10వ తరగతి పరీక్షలు విద్యార్థులు ఏ విధంగా రాయాలి. విద్యార్థులకు అవగాహన కార్యక్రమము నిర్వహించారు. మంచి మార్కులు సాధించి పాఠశాల కు మంచి పేరు తీసుకురావాలని ఆమె కోరారు.

ఉపవాస దీక్షలో ముస్లిం సోదరులకు సహేరీ

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : స్పోర్ట్స్ క్లబ్ ఆద్వరంలో రంజాన్ మాసంలో లో 30 రోజులు ఉపవాసం ఉండే వారి కోసం సహేరీ పట్టణ ముస్లిం సోదరులు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు, తెలంగాణ బీజేపీ మైనారిటీ మోర్చా కన్వీనర్ మోమిన్ షబాన తెలిపారు.భారతీయ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆమె మాట్లాడుతూ ఇస్లాం శాంతిని బోధిస్తుందని ప్రతిఒక్కరు ప్రశాంతమైన జీవితం కొనసాగించాలన్నారు. ఉపవాస దీక్షలో ప్రతిఒక్కరు ప్రపంచ శాంతి కోసం ప్రార్థించాలన్నారు. ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ వారిని ఉదయం 2నుంచి 4గంటల వరకు సంప్రదిస్తే నేరుగా వారి ఇంటి దగ్గరికి భోజనాలు తీసుకొని వెళ్లి ఇస్తామన్నారు. మౌలానా షేక్.అహ్మద్, గౌస్ పీరా, ఫక్రుద్దీన్, అలిషేర్, సయ్యద్ మునీర్, మొమిన్ యూసుఫ్, జునైద్ బాషా, మున్నా, బాషా, ఇంతియాజ్ పాల్గొన్నారు.

Change of Name

I NEMMAKAYALA NASEEMUNNISA BEGUM (old name) W/o NEMMAKAYALA MOHAMMED HANEEF, H.No. 21/452-Z-23-13, Farooq Nagar, Nandyal - 518501, Nandyal Dist. A. P. hereby state that I have changed my name NEMMAKAYALA NASEEMUNNISA BEGUM (old name) TO NEMMAKAYALA A JIMUNNISA (new name) and known as NEMMAKAYALA AJIMUNNISA

రైతులపై దౌర్జన్యం చేస్తూ విద్యుత్ అధికారులను ఉసిగొల్పడం దుర్మార్గం

విశాలాంధ్ర - నంద్యాల : గడివేముల మండలం కొర్రపోలూరు గ్రామ ప్రభుత్వ భూములలో సాగు చేసుకుంటున్న రైతుల భూములలో విద్యుత్ అధికారులు బలవంతంగా ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, జడ్పీటిసి చంద్రశేఖరరెడ్డి రైతులపై దౌర్జన్యం చేస్తూ విద్యుత్ అధికారులను ఉసిగొల్పడం దుర్మార్గమని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు పేర్కొన్నారు. అధికార పార్టీ జడ్పీటిసి చంద్రశేఖర్ రెడ్డి చెప్పినట్లు వింటూ బలవంతంగా విద్యుత్ ప్రాజెక్టు నిర్మిస్తామని పేద రైతులపై దౌర్జన్యం చేయడం దుర్మార్గమని జిల్లా కలెక్టర్ స్పందించి రైతులు సాగు చేసుకుంటున్న భూములను వారికే దక్కేలా పట్టాలిచ్చి ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబాఫక్రుద్దీన్, సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు కే ప్రసాద్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు నంద్యాల సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ స్పందించి రైతులకు న్యాయం చేసే విధంగా వారు సాగు చేసుకుంటున్న భూములను వారికే పట్టాలివ్వాలని లేని పక్షంలో 600 ఎకరాలను సిపిఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భూ పోరాటాలు నిర్వహించి అరులైన నిరుపేద రైతులకు సాగు భూములుగా పంచుతామని తెలిపారు.

సరిహద్దు రాళ్లు నాటే ప్రక్రియను త్వరగా పూర్తి చేయండి

విశాలాంధ్ర - నంద్యాల : గ్రామాల్లో చేపట్టిన రీ సర్వే పనులకు సరిహద్దు రాళ్లు నాటే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర భూ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి జి.సాయి ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లను సూచించారు. గురువారం విజయవాడ సిసిఎల్ఏ కార్యాలయం నుండి రీసర్వే పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్లు, జేసిలతో సిసిఎల్ఎ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయి ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుండి జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ నిశాంతి.టి, డిఆర్ఓ పుల్లయ్య, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీరామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ఎయిర్ క్రాఫ్ట్ సర్వేకు సంబంధించి పెండింగ్లో వున్న 84 చెక్ పాయింట్లను ఈనెల 30వ తేదీలోగా పూర్తి చేస్తామని సిసిఎల్ఎ స్పెషల్ చీఫ్ సెక్రటరీకి వివరించారు.

సమాజంలో మార్పు కోసం భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడుదాం

విశాలాంధ్ర -బేతంచెర్ల రూరల్ : దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలులర్పించిన సర్దార్ భగత్ సింగ్ ఆశయాలను పూర్తిగా తీసుకొని యువత ముందుకెళ్లాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు అన్నారు. సర్దార్ భగత్ సింగ్ 92 వ వర్ధంతి సందర్భంగా ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ మండల సమితి ఆధ్వర్యంలో స్థానిక పూర్వపు శేషా రెడ్డి ఉన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్దార్ భగత్ సింగ్ బ్రిటిష్ వలసదారుల దోపిడీ పరిపాలనను పారదోలి భారతదేశాన్ని విముక్తి చేయడం కోసం జరిగిన జాతీయ ఉద్యమంలో అనేకమంది బలిదానాలు చేశారన్నారు. కేంద్రం లోని మోడీ ప్రభుత్వం వరుసగా అధికారం చేపట్టి తొమ్మిది సంవత్సరాలు కావస్తుంది. ముఖ్యంగా జాతీయ నూతన విద్యా విధానం 2020 పేరుతో విద్యారంగాన్ని కాషాయీకరణ చేస్తూ, కార్పోరేట్ కరణ చేస్తూ రిజర్వేషన్లకు పాతర వేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో నిరుద్యోగం తాండవిస్తుందని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న నరేంద్ర మోడీ ఇవ్వకపోగా, ఉన్న ప్రభుత్వ రంగ వ్యవస్థలను ప్రైవేటీకరణ చేస్తూ రిజర్వేషన్లకు తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయి మెంట్ గ్యారెంటీ యాక్ట్ అమలు పరచాలని డిమాండ్ చేశారు. సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్, సహాయ కార్యదర్శి దస్తగిరి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్,ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ మండల నాయకులు ఎల్ల కృష్ణ,శ్రీకర్,షేక్షావలి ,ప్రదీప్,కార్తీక్,శేషాద్రి మరియు ప్రభుత్వ ఐటిఐ,ఏపీ స్కిల్ డెవలప్మెంట్,నర్సింగ్ అండ్ డ్రోన్ జెడ్పిహెచ్ ఎస్ పాఠశాల,కళాశాలల విద్యార్థిని,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరు : భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కోసం పోరాడిన విప్లవ కిశోరాలు సర్దార్ భగత్‌సింగ్, రాజ్ గురు సుఖదేవుల 92వ వర్ధంతి సందర్భంగా గురువారం పట్టణంలోని సీఎస్ఐ ఉన్నత పాఠశాలలో ఏఎస్ఎఫ్ తాలూకా సమితి ఆధ్వర్యంలో సీపీఐ జిల్లా నాయకులు రఘు రాంమూర్తి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.శ్రీని వాసులు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. భారత దేశ బాంబులు వేసి కరపత్రాలు చల్ల దోపిడి పీడన లేని సమాజం కోసం విద్యార్థి యువజనలు మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు.

ఆత్మకూరు టౌన్ : అమర వీరులు షాహిద్ భగత్ సింగ్, రాజ గురు, సుఖదేవ్ ల 92 వ వర్ధంతి సందర్భంగా గురువారం పట్టణంలో ని అర్బన్ కాలనీ భగత్ సింగ్ చిల్డ్రన్ పార్క్ లోని భగత్ సింగ్ విగ్రహానికి 21 వార్డు కౌన్సిలర్ బోయ లక్ష్మమ్మ పూల మాల వేసి నివాళులు అర్పించారు.

జూపాడుబంగ్లా : భగత్ సింగ్ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని వారి ఆశయాలకు కొనసాగించాలని మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు రమేష్ బాబు అన్నారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు అశోక్, అనిల్, శ్రీను,నరసింహ పాల్గొన్నారు.

డోన్ : దేశ స్వాతంత్రం కోసం వీరమరణం పొందిన భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ జీవిత చరిత్రలను పాఠ్యా పుస్తకాల్లో చేర్చాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి మోటా రాముడు, సిపిఐ జిల్లా నాయకులు ప్రభాకర్, సిపిఐ కృష్ణగిరి మండల సహాయ కార్యదర్శి,బి. బొంతిరాళ్ల గ్రామ సర్పంచ్ రవి మోహన్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రణత్ యాదవ్,ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ప్రతాప్, ఏఐవైఎఫ్,ఏఐటీయూసీ నాయకులు సురేంద్ర, విజయ్, రంగస్వామి పాల్గొన్నారు.

డోన్ : విప్లవ వీరులను గుర్తించుకోవాలని ఏపీ మహిళా సమాఖ్య జిల్లా గౌరవాధ్యక్షురాలు నక్కిబాలమ్మ అన్నారు. విప్లవ వీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 92 వ వర్ధంతి సందర్భంగా డోన్ పట్టణంలోని నక్కి రామన్న భవనంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నక్కి రామన్న సతీమణి నక్కి బాలమ్మ చేతుల మీద వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సూర్య ప్రతాప్,నాయకులు రంగస్వామి, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై యువత ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రైవేట్ పాఠశాలల నంద్యాల డివిజన్ అధ్యక్షులు అమీర్ బాషా అన్నారు.అతి చిన్న వయసులోనే వారి ప్రాణాలను త్యాగం చేసిన వారి ఆశయ సాధన కోసం యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు.

లక్షలు తిన్నవారిని కాపాడుతున్న అధికారులు

విశాలాంధ్ర - వెలుగోడు : మండలంలోని అబ్దుల్లా పురం గ్రామంలో ఉపాధిహామీ పనుల్లో భారీగా అవకతవకలు జరిగాయని, కలెక్టర్‌కు పిర్యాదు చేస్తే తనిఖీ కి గురువారం వచ్చిన అధికారులు నామ మాత్రపు తనిఖీలు చేసి వెళ్లారని సర్పంచ్ అంబాల నాగ లక్ష్మమ్మ, గ్రామస్తులు ఆరోపించారు. జంబు లమ్మ గుడి నుంచి వేల్పనూరు పొలాలు, జంబులమ్మ గుడి నుంచి వెంకట శివుడు పొలం వరకు, స్మశానం వద్దగల పంట కాల్వలు పనులు చేశామని రికార్డులను తయారుచేసి లక్షలు తిన్నారని కలెక్టర్ కు పిర్యాదు చేస్తే, ఆ పనులు పరిశీలించకుండానే అధికారులు వెనుతిరిగి వెళ్లారని, మేము వంద మంది బోగస్ పేర్లు ఉన్నాయని పిర్యాదు చేస్తే, కేవలం 20 మందిని మాత్రమే సచివాలయం వద్దకు పిలిపించుకుని విచారణ చేసి వెళ్లారని వారు ఆరోపించారు. నిధులు తిన్నవారిని కాపాడదానికి అధికారులు ప్రయత్నిసున్నారని సర్పంచ్ అన్నారు.ఎన్ ఆర్ జి ఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సర్పంచ్ వెంట తీసుకెళ్లి ఉపాధిహామీ పనులు చేయమని చెబితే, అధికారులు సర్పంచ్‌ను రావద్దన్నారని చెప్పారు. అధికారుల తనిఖీ ఏ మాత్రం సంతృప్తి కరంగా లేదని, కలెక్టర్‌కు మళ్ళీ పిర్యాదుకు చేస్తామని సర్పంచ్ అన్నారు. ఉపాధిహామీ పనుల్లో 20 మంది తో, మిగతా 100 మంది బోగస్ పేర్లతో పనులు చేసామని హాజరు వేసి,వచ్చిన నిధుల ను చేరి సగం పంచుకున్నారని, తెలియని వారికి 500 ఇచ్చి, మొత్తం ఫీల్డ్ సిబ్బంది స్వాహా చేశారని ఆరోపించారు. ఈ విషయం పై అధి కారుల వివరణ అడగగా వారు 4పనులు ఫిర్యాదు చేస్తే , 2 పనులు పరిశీలిం చామని, బోగస్ పేర్లని వారు పిర్యాదు చేసిన వారిని పిలిపించి, పనులకు వెళ్లినట్లుపత్రం వ్రాయించుకున్నట్లు ఎంపిడిఒ,ఎపిడి,ఎపిఓ తెలిపారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యం పదిలం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : అధిక పోషక విలువలు గల చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం పదిలంగా ఉంటుందని అంగ న్వాడి టీచర్లు శైలజ, గుల్జార్, జకీర, మరి యమ్మ, చెన్నమ్మ, మమత, లక్ష్మి కుమారి, గౌసియా, మాధవిలు తెలిపారు. అంతర్జాతీయ చిరుధాన్యాల మహోత్సవము పురస్కరించుకుని ఈనెల 20 నుండి ఏప్రిల్ 3వ తేదీ వరకు జరుగు పౌష్టికాహార పక్షోత్సవాల (పోషన్ పక్వాడ్) సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. గురువారం సూపర్వైజర్ అనురాధ ఆదేశాల మేరకు గర్భవతులు, బాలింతల తో పాటు ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల లోపు చిన్నారుల తల్లిదండ్రులను పిలిపించి వారికి చిరుధాన్యాల మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అంగన్వాడీ కార్యకర్తల ఆయాలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

నాటు సారా స్వాధీనం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని కలవటాల గ్రామానికి చెందిన చిన్న నాగన్న నుండి 10 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రమేష్ రెడ్డి గురువారం తెలిపారు. గ్రామ సమీపంలో నాగన్న నాటు సారాను విక్రయిస్తుండగా పోలీసులతో దాడి చేసి సారాను స్వాధీనం చేసుకుని అతన్ని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సుంకులమ్మ దర్శించుకున్న బీసీ రాజారెడ్డి

విశాలాంధ్ర - బనగానపల్లి : బనగానపల్లె మండలం తమ్మడపల్లె గ్రామంలో వెలిసిన సుంకులమ్మ అమ్మవారి ఆలయంలో బనగానపల్లె మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బిసి రాజారెడ్డి తమ్మడపల్లె గ్రామంలోని టిడిపి నాయకులు ఆహ్వానం మేరకు వారి నివాసాలకు చేరుకొని వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

హెూరా హెూరిగా పొట్టేళ్ల పోటీలు

విశాలాంధ్ర - మిడుతూరు : మండల పరిధిలోని పై పాలెం గ్రామంలో ఉగాది పండుగ సందర్భంగా వాల్మీకి యూత్ ఆధ్వర్యంలో ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లా స్థాయి పొట్టేల పోటీలు గురువారం నిర్వహించారు. ఈ పోటీలను ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా మిడుతూరు ఎస్సై మారుతి శంకర్, పైపాలెం గ్రామ సర్పంచ్ రామచంద్రుడు, వాల్మీకి పెద్దలు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ పొట్టేల పందానికి 14 పొట్టేలు పోటీ పడ్డాయి.హెూరాహెూరీగా సాగిన ఈ పొట్టేళ్ల పందెంలో మొదటి బహుమతి 10116,యంబాయి రాజు పొట్టేలి గెలిచింది. 2వ బహు మతి 6116, లక్ష్మాపురం శిక్షావలి పొట్టేలి గెలిచింది. 3వ బహుమతి 4116 దామగట్ల గ్రామానికి చెందిన వరుణ్ మోయిద్దిన్ గెలుపొందడం జరిగింది. ఆర్గనైజింగ్ కమిటీసభ్యులు మద్రి.రామేశ్వరుడు,రామకృష్ణ వెంకటేశ్వర్లు, శేఖంనాయుడు, శ్రీరామ్,రవి,హరి,సద్దాం,తలారిరాముడు,మెంబర్లు పాల్గొన్నారు.

అర్చకులకు సేవ పురస్కారం

విశాలాంధ్ర - పాణ్యం : ప్రముఖ శైవ క్షేత్రం మండల పరిధిలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు సేవా పురస్కారం బుధవారం ఉగాది పండుగను పురస్కరించుకొని రాష్ట్ర దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులైన కంపమల్ల నాగ పుల్లయ్య శర్మ,కంపముల వీరయ్య శర్మలను పట్టు వస్త్రాలతో ఆలయ ఈవో రామకృష్ణ సన్మానించి ఒక్కొక్కరికి 10,116/- నగదును అందజేయడం జరిగింది.ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ చైర్మన్ శివరామిరెడ్డి, మిలిటరీ సుబ్బారెడ్డి, వెంకటసుబ్బయ్య, సిబ్బంది సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

మూడవ విడత వైయస్సార్ ఆసరా పథకంపై వెర్నెస్ ప్రోగ్రాం

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : మండలంలోని 80 బన్నూరు గ్రామంలో వైయస్సార్ ఆసరా పథకంపై పొదుపు మహిళలతో ఏపిఎం అంబమ్మ ఆధ్వర్యంలో గురువారం అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపిఎం అంబమ్మ మాట్లాడుతూ బన్నూరు గ్రామం నందు నాలుగు గ్రామ సంఘాలు ఉన్నాయి ,ప్రగతి గ్రామ సంఘము నందు 23 సంఘాలకు 1149254/- సరోజినీ గ్రామ సంఘమునకు 21 సంఘాలకు 585264/- గులాబీ గ్రామ సంఘం నందు 17 సంఘాలకు 624491/- లక్ష్మీ నగర్ గ్రామ సంఘం నందు రెండు సంఘాలకు 121013/- రూపాయలు రావడం జరిగిందని వారన్నారు. మొత్తం గ్రామానికి 2480022/- రూపాయలు రావడం జరిగింది. మూడో విడత కింద ఆసరా 2480022/- రూపాయలు వచ్చాయని వారు తెలిపారు. గ్రామంలోని పొదుపు సభ్యులందరూ పొదుపులు పెంచుకొని ఆదాయం అభివృద్ధి చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిలు దేపాల్,రమేష్, గ్రామ సంఘం వివోఏలు ప్రమీల, నాగన్న, అశోకు,పొదుపు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు

విశాలాంధ్ర - అవుకు : హిందువుల పండుగలలో ప్రధానమైన పండుగ ఉగాది. మండలంలోని అన్ని గ్రామాలలో ఉగాది పర్వదినాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. గురువారం సంప్రదాయ బద్ధంగా అమ్మవారికి బోనాలను సమర్పించారు. మండల కేంద్రంలోని అవుకు పట్టణంలో మూలమ్మ, ఎల్లమ్మ, పెద్దమ్మ, సుంకులమ్మ, మారెమ్మ, కుంటెమ్మ, జమ్ములమ్మ అమ్మవారి లకు బోనాలను సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. చల్లా చిన్నపరెడ్డి కాలనీలోని మూలమ్మ అరుగు వద్ద కాలనీకి చెందిన 27 మంది మహిళలు బోనాలను సమర్పించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అన్ని గ్రామాలలో రైతులు ఎద్దులను, నాగళ్లను అందంగా అలంకరించి ప్రత్యేక సాగుబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ నాయక్ అవుకు పట్టణ బలిజ సంఘం అధ్యక్షుడు కునుకుంట్ల వెంకటరమణ, కాంట్రాక్టర్ మద్దయ్య, మాయలూరి మద్దయ్య,వెంకట రాముడు నాయక్, అరుణ్ నాయక్, హరి, రామాంజనేయులు, మాయలూరి మనోజ్, వెంకట్ రాముడు, కంబగిరి, స్వీట్ నాగేశ్వర్ రెడ్డి భక్తులు పాల్గొన్నారు.

నేటికీ కుల వివక్షతతో దళితులపై దాడులా ?

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల మండలం మునగాల గ్రామానికి చెందిన నరహరి అనే దళిత కులానికి చెందిన బాధితుడు ఉగాది పండగ దినాన్ని పురస్కరించుకొని దైవ దర్శనం కోసం గుడిలోకి వెళుతుంటే అక్కడ అగ్రకులాల వారు కుల వివక్షత చూపుతూ దాడి చేయడం తగదని ఇది సిగ్గుపడే చర్య అని దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు చెన్నయ్య, ప్రభాకర్‌లు డిమాండ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో దళితులు మూతికి ముంత ముడ్డికి చీపురు కట్టుకొని తిరిగేటి రోజులలో మహానుభావుడు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలన హక్కులు పొందుతూ గుండెల మీద చేతులు వేసుకొని జీవిస్తున్న తరుణంలో నేటికీ ఇలాంటి సంఘటనలు జరగడం సిగ్గుచేటన్నారు. ఏది ఏమైనా అధికారులు జరిగిన సంఘటనపై తగు చర్యలు తీసుకొని బాధితునికి న్యాయం చేయాలని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర - బనగానపల్లి : మండలం పరిధిలోని పాతపాడు గ్రామంలోని ఉమామహేశ్వర హై స్కూల్‌లో 2008-2009 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. ముందుగా ఉమామహేశ్వర హై స్కూల్ కరస్పాండెంట్ హెడ్మాస్టర్ కొండారెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఎందుకంటే విద్యార్థులు పదవ తరగతి తర్వాత వారి వారి అభిరుచులకు అనుకూలంగా కోర్సులను తీసుకుని మంచి ఉన్నత స్థాయికి ఎదగారని, ఇప్పుడు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకుని అందరూ ఒక చోట చేరి వారి అభివృద్ధికి తోడ్పడినటువంటి స్కూల్ పరిసరాలను గుర్తుకు తెచ్చుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నాగముణి రెడ్డి, ఉపాధ్యాయులు రామకృష్ణ, రామ్మోహన్ రెడ్డి, గొల్ల కుమారస్వామి, రాజా హుస్సేన్ ,బాలచంద్రుడు, సుబ్బారావు ,సుంకన్న, శివనాగిరెడ్డి, వెంకట శివుడు ఉపాధ్యాయులతోపాటు విద్యార్థులు కాసిం,మద్దిలేటి స్వామి ,అమర్ ,గాది లింగ, దూద్ పేరా, నాగరాజు, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనాధ శవానికి అంత్యక్రియలు

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని నల్లమల అటవీ సమీప గ్రామమైనటువంటి మహదేవాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ పెద్ది రమణయ్య మానవత్వాన్ని చాటుకున్నారు.గ్రామంలో గుర్తుతెలియని సాధువు మృతి చెందడంతో అంత్యక్రియలు నిర్వహించేందుకు ఎవరు ముందుకు రానీ సమాచారాన్ని గమనించిన పెద్ది రమణయ్య సంఘటన స్థలానికి చేరుకొని ఖర్చు ను అక్కడికక్కడే తక్షణమే పంపిణీ చేసి, తనకున్నటువంటి మానవతా హృదయాన్ని చాటుకున్నారు. మహదేవపురం గ్రామంలో గల దస్తగిరి స్వామి దర్గా ఆవరణం లో గుర్తు తెలియని సాధువు మృతి చెందిన సంఘటన గ్రామంలో దావనంలా వ్యాపించింది. అయితే అంత్యక్రియలు నిర్వహించేందుకు అనాధ మృతదేహాన్ని శాశ్వత విశ్రాంతి గల స్థలానికి చేర్చేవారు ఎవరు ముందుకు రాకపోవడం జరిగింది. గ్రామ పంచాయతీ అధికారి, సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దల సమక్షంలో అనాథ సాధువు మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించినట్లు సమాచారం. మానవత్వం చాటుకున్న సర్పంచ్ పెద్ది రమణయ్యను పార్టీలకు అతీతంగా గ్రామ ప్రజలు అభినందనలతో ముంచెత్తారు.

వాలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర - పాములపాడు : మండలంలో మూడు వాలంటీర్ పోస్ట్ ఖాళీగా ఉన్నాయని వాటికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఇన్చార్జి ఏం పి డి ఓ సుమిత్రమ్మ గురువారం ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండలంలో ఎర్రగుడూరు, వేంపెంట, జూటూరు 2గ్రామపంచాయతీలో బిసిఏ జనరల్ కేటగిరీకి చెందిన ఒక్కొక్క వాలెంటరి పోస్టు ఖాళీగా ఉన్నాయని ఈ పోస్టులకు పదో తరగతి పాస్ అయ్యి 18 నుండి 35 సంవత్సరాల లోపు ఉన్న యువతి యువకులు అర్హులనీ అలాంటివారు ఈనెల 25లోపల దరఖాస్తు చేసుకోవాలని 27న దరఖాస్తులను పరిశీలించి 28న ఇంటర్వ్యూలు జరిపి 29న ఎన్నికైన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారని 31న ట్రైనింగ్ ఇచ్చి ఏప్రిల్ 1న నియమిస్తారని అర్హత గలవారు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 24, మార్చి 2023

ప్రేమను గెలిపించిన పిడకల సమరం

విశాలాంధ్ర - ఆస్పరి : ప్రేమికులను విడదీసిన పెద్దలను చూసి ఉంటాం. ప్రేమ కథలు విషాదాంతంగా ముగిసిన సందర్భాలను విని ఉంటాం. ప్రేమను గెలిపించే పోరాటం మనకు అరుదుగా కనిపిస్తుంటుంది. అలాంటి పోరాటమే ఒకటి సాంప్రదాయంగా గురువారం మండల పరిధిలోనే కైరిప్పుల గ్రామంలో కొనసాగింది. ప్రేమికులైనా వీరభద్ర స్వామి, కాళికాదేవిలను ఒకటి చేసింది. సాంప్రదాయం ప్రకారం కారుమంచి గ్రామం నుంచి పెద్దిరెడ్డి వంశస్తులైనా నందకిషోర్‌రెడ్డి గుర్రంపై మంది మాక్బులం, తప్పెట్లు, మేళ తాళాలతో కైరిప్పల గ్రామానికి చేరుకున్నాడు. వీరభద్ర స్వామి,కాళికాదేవిలవర్గీయులుగాగ్రామస్తులు విడిపోయారు. పరస్పరం ఒకరిపై ఒకరు పిడకలతో దాడి చేసుకున్నారు. వందల సంఖ్యలో పిడకలు ఒక్కసారిగా గాల్లోకి లేచి ప్రత్యర్థి వర్గం పై పడుతుంటే ఉత్సాహం రెట్టింపు అయింది. ఒకసారి ఒక వర్గం వారిది పైచేయి అవుతుంటే... మరోసారి మరో వర్గం వారిది పైచేయిగా నిలిచింది. తమ వర్గం వారు గెలవాలనే తపనతో మహిళలు సైతం పిడకలు అందించి మగవారికి సాయంగా నిలిచారు. కుప్పగా వేసిన పిడకలు అయిపోయేంతవరకు అరగంట పాటు పోరు కొనసాగింది. ఈ సంగ్రామంలో 30మందికి పైగా స్వల్ప గాయాలయ్యాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆదోని డీఎస్పీ వినోద్ కుమార్ పర్యవేక్షించారు. ఆలూరు సీఐ ఈశ్వరయ్య, ఎస్సై వరప్రసాద్ ల తో పాటు నలుగురు ఎస్ఐలు, 80మంది పోలీసు సిబ్బందితో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. ఆలయ ఈవో రాంప్రసాద్, సర్పంచ్ తిమ్మక్క, మాజీ సర్పంచ్ శరవన్న, బీటెక్ బద్రి, కుక్కల రంగన్న గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - ఆస్పరి : వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవా లకు వస్తున్న ప్రజలు, భక్తులు సీపీఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సీపీఐ జిల్లా కార్య దర్శి బి.గిడ్డయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని కైరిప్పల గ్రామంలో శ్రీ కాళికాదేవి, వీరభద్ర స్వామి ఉత్సవాల్లో భాగంగా కామ్రేడ్ పుప్పాల దొడ్డి బండమీద వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం సిపిఐ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అలాగే త్రాగు నీటిని ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కైరిప్పుల గ్రామంలో తొమ్మిది రోజులు పాటు నిర్వహించే వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా తేరు బజారు, ఎస్సీ కాలనీలో వేరువేరుగా రెండుచోట్ల చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఈ ఉత్సవాలకు తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుండి కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చే భక్తులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి విరుపాక్షి, మాజీ సర్పంచ్ శరవన్న, సీపీఐ సీనియర్ నాయకులు తిక్కయ్య, శ్రీనివాసులు, మారెన్న, రంగన్న, పులికొండ, ముద్ద రంగన్న, ఉప సర్పంచ్ వెంకటేష్, సీపీఐ శాఖ కార్యదర్శి వీరేష్, సహాయ కార్యదర్శి వీరేష్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రమేష్, గ్రామ నాయకులు శేఖర్, ఉరుకుందు, నవీన్, రెవన్,అనిల్, శివాజీ పాల్గొన్నారు.

సంక్షేమ విద్యాలయాల్లో 5వ తరగతి ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - కోడుమూరు : మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ విద్యాలయాల్లో 2023-2024 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని కర్నూల్ జిల్లా కన్వీనర్ గోరంట్ల పాఠశాల ప్రిన్సిపాల్ శంషున్నిసా తెలిపారు. ఈ మేరకు ఆమె గురువారం ఒక ప్రకటన విడుదల చేస్తూ కర్నూలు జిల్లాలోని 3పాఠశాలలో ఆరెకల్, వెల్దుర్తిలలోని 2 బాలికల పాఠశాలలు,బాలురకు గోరంట్ల పాఠశాలల్లో ప్రవేశాలు కల్పిస్తారని గోరంట్ల ప్రిన్సిపాల్ చెప్పారు.ప్రతి పాఠశాలలో 80సీట్లు ఉన్నాయని,విద్యార్థులకు 9నుండి 11 సంవత్సరాల వయస్సు మించి ఉండరాదన్నారు. ఎస్సి,ఎస్టి విద్యార్థులు 9నుండి 13 సంవత్సరాల వయస్సు పరిమితి ఉంటుందన్నారు.ఆదాయం పరిమితి రూ.100000లు మించరాదని తెలిపారు.దరఖాస్తులను ఆన్లైన్లో వెబ్ సైట్ లో ఏదైనా ఇంటర్నెట్ సెంటర్ నుండి దరఖాస్తు చేసుకోగలరని సూచించారు.ఈ ఏడాది నుంచి ప్రవేశ పరీక్ష ద్వారా సీట్లు భర్తీ నిర్వహించనున్నారని తెలియజేశారు.గడువు ఏప్రిల్ 4వ తేదీ వరకు మాత్రమే ఉంటుందన్నారు. వివరాలకుఫోన్ నెంబర్ 9866559664,9948025190సంప్రదించగలరని వివరించారు.

గార్లదిన్నెలో భీరలింగేశ్వరస్వామి దేవర

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు టౌన్ : ఎమ్మిగనూరు మండలం గార్లదిన్నె గ్రామంలో 26నుండి 29వరకు భీరలింగేశ్వర స్వామి దేవర మహోత్సవం అంగరంగ వైభవంగా జరగనుంది. ఇప్ప టికే ఆలయ కమిటీ ఆధ్వర్యం లో ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. 28వ తేదిన కురువ సోదరులు, ఆడపడుచులు పటం ఎక్కే కార్యక్ర మం నిర్వహిస్తారు. మూడు రోజుల పాటు అన్న దానం కార్యక్రమం నిర్వహిస్తున్నమని, పూజా కార్యక్రమాలకు కులజనులు పెద్ద ఎత్తున తరలి రావాలని కమిటీ నిర్వాహకులు తెలిపారు.

వెలవెలబోయిన తహశీల్దార్ కార్యాలయం

విశాలాంధ్ర - హొళగుంద : తహశీల్దార్ కార్యాలయంలో గురువారం సంబంధిత అధికారులు ఎవరూ లేక వెలవెల పోయిందని ప్రజలు ఆరోపించారు. ప్రజా పనులు నిమిత్తం అధికారులు వద్దకు వస్తే ఎవ్వరూ విధులకు హాజరు కాకపోవ దంతో సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని ప్రజలు అంటున్నారు. మండల జర్నలిస్టులు నిరసన కార్యక్రమం చేపట్టి వినతి పత్రం ఇవ్వడానికి అధికారుల కోసం గంటల తరబడి ఎదురు చూసినా ఫలితం లేక అటెండర్ ఆనంద్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఫేస్ యాప్‌లు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినప్పటికీ అధికారులు విధులకు దుమ్మా కొట్టడం విచిత్రంగా ఉన్నదని ప్రజలు వాపోయారు. తహశీల్దార్ కార్యాలయంలో అటెండర్లు ఆనంద్,ఈరన్న ఔట్సోర్సింగ్ సిబ్బంది బసవరాజు తప్ప మిగిలిన సిబ్బంది ఎవరు విధులకు హాజరు కాలేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు ఇవ్వక పోయినప్పటికీ అధికారులు విధుల దుమ్మా కొట్టారని ప్రజలు పేర్కొన్నారు.ఎండిఓ కార్యాలయంలో ఎండిఓ దాసా నాయక్ సిబ్బంది విధులకు హాజరై ప్రజా పనులను ముగించారు.అలాగే గ్రామ సచివాలయాల్లో అరకొర సిబ్బంది మాత్రమే విధులకు హాజరయ్యారు.రెవెన్యూ కార్యాలయంలో సంబంధిత అధికారులు అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. తహశీ ల్దార్ హుస్సేన్ సాబ్‌ను సంప్రదించగా రెవెన్యూ పని నిమిత్తం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఉన్నానని అందువల్ల రాలేకపోయానన్నారు. జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకొని రెవెన్యూ అధికారులు సక్రమంగా విధులకు హాజరయ్యేలా చూడాలని మండల ప్రజలు విజ్ఞప్తి చూశారు.

సేవ్ జర్నలిజం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ప్రభుత్వాలు చేసే అవినీతి, అక్రమాలను ఎత్తిచూపే జర్నలిస్టుల పై ఉప, దేశద్రోహం లాంటి చట్టాలను ప్రయోగించడం ఆపేయాలని ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కొండప్ప, కె.నాగరాజు ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఎన్వీ.సుబ్బయ్య, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు ఈ.ఎన్.రాజు, శ్రీనివాస్‌గౌడ్, కోశాధికారి సీ.రామాంజనేయులు, జిల్లా సహాయ కార్యదర్శి శివరాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. మార్చి 23భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ వర్ధంతి సందర్భంగా సేవ్ జర్నలిజం డే కార్యక్రమానికి ఐజేయూ పిలుపు ఇచ్చింది. దీంతో కర్నూల్ నగరంలో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యం లో కొండారెడ్డి బురుజు నుంచి పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీ నిర్వహించారు. విగ్రహం ముందు ధర్నా నిర్వహించి అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, మీడియా పరిస్థితి పాలకుల దృష్టికి తీసుకెళ్లడానికి దేశవ్యాప్తంగా 'సేవ్ జర్నలిజం' దినోత్సవాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్‌ను ఇవ్వాలని, ఆంధ్రప్రదేశ్‌లో గతంలోని ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన అన్ని ఇతర సౌకర్యాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సీనియర్ జర్నలిస్టులు ఏబీఎన్ సుంకన్న, మల్లికార్జున ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యులు చిరంజీవి, మధు, నాయకులు దిశా పేపర్ బ్యూరో నాగేశ్వర రావు, వీడియో జర్నలిస్టు యూనియన్ నాయకులు స్నేహల్, సూరి, కిరణ్, రామ్మోహన్, రాజు,నాగేష్,రమేష్,సురేష్,సురేంద్ర,నరసింహపాల్గొన్నారు

హొళగుంద: దేశంలో రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు సహించరానిదని మండల ఏపీయూ డబ్ల్యూజే సంఘం అధ్యక్షుడు సిహెచ్ నాగరాజ్ అధ్యక్షులు బియ్యం అమీర్ సాబ్ అన్నారు. ఏపీయూడబ్ల్యూజే సంఘం నాయకులు నాగప్ప,విరుపాక్షి,రవికుమార్,నాగరాజు ,ముధస్సర్,మహబూబ్ బాషా,మహేష్,నాగరాజ్,అమీర్ సాబ్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దకడబూరు : జర్నలిస్టుల రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టాలను తీసుకో రావాలని ఏపీయూడబ్ల్యూజే తాలూకా ఉపాధ్యక్షుజూ వుల్లయ్య డిమాండ్ చేశారు. తాలూకా సహాయ కార్యదర్శి ఈరన్న, మండల కోశాధికారి నారాయణ, సహాయ కార్యదర్శి లింగమూర్తి, రాజు తదితరులు పాల్గొన్నారు.

పత్తికొండ : సమాజంలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిజాన్ని కాపాడుకుందాం అని ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గ అధ్యక్షులు ఎం. సాల్ రంగడు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇర్ఫాన్‌లు అన్నారు. ఏపీయూ డబ్ల్యూజే నియోజకవర్గ అధ్యక్షులు ఎం.రంగన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఓబులేసు, గౌరవ సలహాదారులు ఎం.నాగరాజు, నాయకులు పవన్, లక్ష్మీనారాయణ, హనుమంతు,నాగరాజు,తాజుద్దీన్, రాజగోపాల్, గిడ్డయ్య, రవికుమార్, భాష, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

కోసిగి : దేశంలో ఉన్నటువంటి జర్నలిస్టులు మీడియా సంస్థలపై దాడులను అరికట్టాలని,స్వాతంత్ర్య సమరయోధుడు జర్నలిస్టు, బహుముఖ ప్రజ్ఞాశాలి షహీద్ భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా సేవ్ జర్నలిజం డే ను పురస్కరించుకొని సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల ఏపీయూడబ్ల్యూజే కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో తాలూకా ఉపాధ్యక్షులు శ్రీరాములు ,మండల అధ్యక్షులు షబ్బీర్ , మండల ప్రధాన కార్యదర్శి ప్రదీప్‌ల అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. మండల నాయకులు ట్రెజరరీ.నాగరాజు, ఉపాధ్యక్షు లు కర్రెప్ప, ఈరన్న, మధు,ప్రవీణ్, ప్రభు, రఘు, మహమ్మద్, జీవన్, రంగస్వామి, సతీష్,లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.

గోనెగండ్ల : జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ఏపీయూ డబ్ల్యూజే నాయకులు అక్బర్ వలి, ఈశ్వర్, కట్టుబడి ఖలీల్, కరుణాకర్, షఫీ భాషా,ఎన్ వి బాబు నాయుడు,బీసీ విద్యార్థి సంఘం జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ లు అన్నారు. ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు వి. మధు,జి కిరణ్‌కుమార్, మద్దిలేటి, కడియాల వెంకటేష్, శేఖర్,శీను, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆదోని : జర్నలిస్టు హక్కులను హరిస్తే సహించేది లేదని ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు అరేకల్ దేవదాస్, జిల్లా కార్యవర్గ సభ్యుడు మహమ్మద్ గౌస్‌లు అన్నారు. గురువారం ఐజేయు పిలుపుమేరకు సేవ్ జర్నలిజం సేవ్ డెమొక్రసీ అంటూ ప్ల కార్డులు ప్రదర్శించి స్థానిక భీమా సర్కిల్లో రాస్తారోకో నిర్వహించి నినాదాలు చేశారు. అనంతరం ర్యాలీగా సబ్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి కార్యాలయం ముందు నిరసన తెలియజేసి సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కు డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు ఆరేకల్ దేవదాస్, జిల్లా కార్యవర్గ సభ్యుడు మహమ్మద్ గౌస్, సీనియర్ పాత్రికేయులు ఆర్ఎల్ఎన్ మూర్తి.చిన్న పత్రికలు సంఘము. రాష్ట్ర కార్యదర్శి. సునీల్ ఏపీయూడబ్ల్యూజే మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు హుస్సేన్ భాష, మాజీ పట్టణ కార్యదర్శి సురేంద్ర, ఏపీయూడబ్ల్యూజే సభ్యులు ఖాసీం, శ్రీను, వెంకటేష్, రామాంజనేయులు, రవికుమార్, భాస్కర్, సుధాకర్, రవికుమార్, శివ, విశాలాంధ్ర రాజు, నరసింహులు, జాకీర్ , సిరాజ్ , తాహెర్ ,బషీర్, శ్రీనివాస్, నాగరాజు, లతీఫ్, శాష, చాంద్, నరసప్ప, కీరా, శ్రీనివాస్ పాల్గొన్నారు

భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడాలి

విశాలాంధ్ర-పత్తికొండ : భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటాలు చేపట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య విద్యార్థి, యువజన సంఘాలకు పిలుపునిచ్చారు. గురు వారం కర్నూలు జిల్లా పత్తికొండలోని చదువుల రామయ్య భవనంలో సర్దార్ భగత్ సింగ్ 92వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పి.రామచంద్రయ్య మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రోద్యమంలో పోరాడిన అత్యంత ప్రభావశీలుల లో సర్దార్ భగత్ సింగ్ ఒకరిని గుర్తు చేశారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారు మంచి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి నజీర్, సీపీఐ ప్రజాసంఘాల నాయకులు గురుదాస్, తిమ్మయ్య, కారన్న, జొహరాపురం కాశి,రాజప్ప,శివ, ఉపేంద్ర,విష్ణు,భాష పాల్గొన్నారు.

మంత్రాలయం : స్వాతంత్ర సమర యోధుడు కామ్రేడ్ భగత్ సింగ్ 92వ వర్ధంతిని గురువారం నాడు మంత్రాలయం శారదా స్కూల్ నందు- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు జాన్,రాము,చక్రి,శారదాస్కూల్ స్టాఫ్ పాల్గొన్నారు.

పెద్దకడబూరు : భగత్ సింగ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు జాఫర్ పటేల్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని సీపీఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీపీఐ మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం తాలూకా కార్యదర్శి ఆంజనేయ, రంగస్వామి, గురుస్వామి, శివకుమార్, నాగరాజు, తిమ్మప్ప, రామాంజి, మల్లి, చిన్నోడు తదితరులు పాల్గొన్నారు.

గోనెగండ్ల: భగత్ సింగ్ జీవితం నేటి యువతరానికి స్ఫూర్తి దాయకమని ఆయన ఆశయాలు కొనసాగించాలని ఏఐఎస్ఎఫ్ తాలుకా అధ్యక్షుడు ముని స్వామి అన్నారు. గురు వారం మండల కేంద్రమైన గోనెగండ్ల లో ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 92వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా భగత్ సింగ్, చిత్రపటంకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఏఐఎస్ఎఫ్ మన్సూర్, ముజీబ్,రఫీక్,ఈరన్న,రవి, పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు : భారతదేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన సర్దార్ భగత్ సింగ్ ఆశయాలను పూర్తిగా తీసుకొని యువత ముందుకెళ్లాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి రంగన్న అన్నారు. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విజేంద్ర,రాజీవ్, రంగస్వామి, తిమ్మగురుడు, ఖాదర్, సమీర్, రామాంజ నేయ, బాబు, కిరణ్, వెరేశ్, కృష్ణ, సీపీఐ నాయకులు భాస్కర్ యాదవ్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి : స్వాతంత్ర సమరయోధుల సేవలు మరువలేనివని సీపీఐ మండల కార్యదర్శి టి.కృష్ణ అన్నారు. సీపీఐ నాయకులు ప్రజాసంఘాలు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఆస్పరి : భగత్ సింగ్ జీవితం నేటి యువతరానికి స్ఫూర్తి దాయకమని ఆయన ఆశయాలు కొనసాగించాలని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రమేష్ అన్నారు. ఏఐవైఎఫ్ నాయకులు రాజశేఖర్, శేఖర్, ఉరుకుందు, రంగస్వామి, సురేష్, ఏఐఎస్ఎఫ్ మండల సహాయ కార్యదర్శి రెవన్, ధోని, మహేష్, నవీన్, శేఖర్, భాస్కర్ పాల్గొన్నారు.

కోడుమూరు : భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీరాములు గౌడ్ డిమాండ్ చేశారు.గురువారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో సీపీఐ- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమర యోధుడు కామ్రేడ్ భగత్ సింగ్ 92వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సీపీఐ, ఏఐఎస్ఎఫ్,హమాలి కార్మికులు హరి,అనిల్, కిరణ్,బలరాం, బజారి, సోమేష్,అజయ్, ఏడుకొండలు, రంగస్వామి, ఉదయ్, పులికొండ తదితరులు పాల్గొన్నారు.

దేవనకొండ రూరల్ : స్థానిక సీపీఐ కార్యాలయంలో భగత్ సింగ్ 92వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె. మదిలేటి శెట్టి గారు హాజరైయ్యారు. సీపీఐ పట్టణ కార్యదర్శి నెట్టేకల్, ప్రజా సంఘాల నాయకులు రామాంజనేయులు, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు మనోజ్ కుమార్, మధు,సూరి,కిరణ్, నరేష్, భాస్కర్, కోదండ తదితరులు పాల్గొన్నారు.

ఆదోని రూరల్ : ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఏఐవైఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు కె.లక్ష్మిరెడ్డి విద్యార్థి యువజన సంఘాల నాయకులకు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి విజయ్, ఏఐటియుసి పట్టణ కార్యదర్శి ప్రకాష్,ఆటో యూనియన్ పట్టణ కార్యదర్శి వైటి భీమరాజు ఏఐవైఎఫ్ నాయకులు బాలకృష్ణ, డేవిడ్, నర్సింలు, బాలు, మారెప్ప పాల్గొన్నారు.

పత్తికొండ : ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి పట్టణ పురవీధుల గుండా విప్లవం వర్ధిల్లాలి, ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినాదాలు చేసుకుంటూ నాలుగు స్తంభాల మండపం వరకు కాగడాల ప్రదర్శన చేపట్టడం జరిగింది. గురుదాస్, సుల్తాన్, కారన్న, కృష్ణయ్య, సురేంద్ర కుమార్, నెట్టి కంటయ్య, నజీర్, గుండు భాష, ఉపేంద్ర పాల్గొన్నారు.

కర్నూలు : భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కోసం పోరాడిన విప్లవ కిశోరాలు సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవుల 92వ వర్ధంతి సంద ర్భంగా స్థానిక సిఆర్ భవన్‌లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వర్ధంతి సభను నిర్వహించారు .ముందుగా భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవుల చిత్రపటానికి సీపీఐ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు కె. రామాంజనేయులు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప లు పూలమాలవేసి నివాళులర్పించారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె. శ్రీనివాసులు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో రామాం జనేయులు,మునెప్ప, సీపీఐ కర్నూల్ నగర కార్యదర్శి రామ కృష్ణారెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న,జిల్లా ఉపాధ్యక్షులు శరత్, ఏఐటీయూసీ నగర కార్యదర్శి రామ ంజి,ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈశ్వర్, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, హొటల్ వర్కర్స్ యూనియన్ నాయకు లు పురుషోత్తం, ఏఐవైఎఫ్ నాయకులు శేషన్న ,చాంద్ భాషా,చిన్న కాసిం, సాయి, ఏఐఎస్ఎఫ్ నగర నాయకులు అశోకు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు అండగా ఏపీయూడబ్ల్యూజే

విశాలాంధ్ర - కర్నూల్ : వీడియో జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చిన ఏపీయూ డబ్ల్యూజే అండగా ఉంటుందని ఐజేయూ జాతీయ సమితి సభ్యులు జీ. కొండప్ప, కె.నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఈ.ఎన్. రాజు, శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి అంజి, జిల్లా సహాయ కార్యదర్శి శివరాజ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిరంజీవి అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూ డబ్ల్యూజే) అనుబంధంగా కర్నూల్ వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం గురువారం కలెక్టరేట్ ప్రాంగణం లోని మీడియా రూం దగ్గర జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ వార్తల సేకరణలో కొంతమంది అక్రమార్కుల నుంచి ప్రతిఘటన ఎదురయ్యే అవకాశం ఉందని, వీడియో జర్నలిస్టులు కొన్ని జాగ్రత్తలు వహించాలని సూచించారు. వీడియో జర్నలిస్టులకు ఇబ్బంది ఎదురైన యూనియన్ అండగా ఉంటుందని భరోసాని ఇచ్చారు. అనంతరం వీడియో జర్నలిస్టుల నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు.

నూతన కార్యవర్గం : యూనియన్ గౌరవ అధ్యక్షులుగా సిటీ కేబుల్ జనరల్ మేనేజర్ ఎస్కే మహేష్, గౌరవ సలహాదారులు ఎం.వీరేశం, అధ్యక్షుడిగా జె. స్నేహల్ ఉపాధ్యక్షులుగా కె.రాజు, వి.రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి గా ఎన్వీ. కిరణ్ కుమార్, సహాయ కార్యదర్శులుగా ఎ.సూర్య బాబు, కె.అనిల్‌కుమార్, కోశాధికారి ఇ. చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎ.చెన్నయ్య, కార్యవర్గ సభ్యులుగా సురేంద్ర బాబు, చాంద్ బాషా, సురేష్, రమేష్, రామకృష్ణారెడ్డి, నాగేష్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమ లో ఏపీయూడబ్ల్యూ జే నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

20 ఏళ్ల నాటి సమస్య పరిష్కారం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు నగర పంచాయితీ లోని పడమర బిసి కాలనిలో గత 20 సంవత్సరాలుగా ప్రజల ఇంటి నివాసాలపై ఉన్న 33 కెవి విద్యుత్ తీగల కారణంగా తరచూ ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నందున కాలనీ ప్రజలు సమస్యను వార్డు కౌన్సిలర్ ఖలీల్ ఆధ్వర్యంలో గూడూరు నగర పంచాయతీ వైస్ చైర్మన్ పిఎస్అస్లాం దృష్టికి తీసుకుని వెళ్లారు. వైస్ చైర్మన్ వార్డు కౌన్సిలర్ లు సమస్యను కోడుమూరు ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్ కు తెలియజేయడంతో ఆయన స్పందించి సమస్య పై విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి ఎమ్మెల్యే నిధులు 21లక్షలతో విద్యుత్ తీగలను మరొక చోటికి మార్చడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు ప్రజలు స్థానిక నాయకులతో కలిసి గూడూరు నగర చైర్మన్ జులుపాల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ అస్లాం, కౌన్సిలర్ ఖలీల్ ను వైసీపీ పార్టీ కార్యాలయంలో పూలమాలలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. రెండవ వైస్ చైర్మన్ లక్ష్మన్న, కౌన్సిలర్ మద్దిలేటి, వైసీపి నాయకులు హబీబ్, సచివాలయ కన్వీనర్ చికెన్ వలి, నాయకులు నాగేంద్రప్ప, అబ్దుల్ ఖాదిర్, హాఫిసాబ్, కండక్టర్ మిన్నల్ల, అటెండర్ మిన్నల్ల, పాముల శివ, మౌలాలి, తేజ పాల్గొన్నారు.